ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.18.01.2026 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆరోగ్య భారత్ లక్ష్యంగా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పని చేస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.
2. మేడారంలో ఈ రోజు సాయంత్రం రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుంది.
3. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు ఖమ్మం జిల్లాలో 367 కోట్ల రూపాయల విలువ చేసే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.
4. భారత కమ్యూనిస్ట్ పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు ఈ రోజు ఖమ్మం జిల్లాలో ప్రారంభమవుతాయి.

------------------------------

**కిషన్ రెడ్డి**

ఫిట్ ఇండియా ద్వారా ఆరోగ్య భారత్ లక్ష్యంగా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పని చేస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో సండేస్ ఆన్ సైకిల్ 57వ హైదరాబాద్ ఎడిషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్రమంత్రి మాట్లాడుతూ.. ప్రజల జీవన విధానంలో వచ్చిన మార్పులు, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, వాతావరణంలో మార్పుల కారణంగా అనారోగ్యం, ఊబకాయం వంటి సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. శక్తివంతమైన యువత దేశంలో ఉందని, యువత ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్య భారత్ నిర్మాణం సాధ్యమవుతోందన్నారు. ఆరోగ్యవంతమైన యువత మేధస్సే దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.

**బైట్ - కిషన్ రెడ్డి**

కేంద్ర యువజన వ్యవహారాల శాఖ నిర్వహించినా ఈ కార్యక్రమంలో క్రీడా, సామాజిక, రంగాల ప్రముఖులు, పెద్ద సంఖ్యలో ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు పాల్గొన్నారు.

**జీఎస్**

-----------------------------

**కేబినెట్**

ఇవాళ సాయంత్రం మేడారంలో రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా మేడారం అభివృద్ధి, మాస్టర్ ప్లాన్, జాతర ఏర్పాట్లపై కేబినెట్ సమీక్షించనుంది. అలాగే, ములుగు జిల్లాలో 14 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే పోట్లాపూర్ ఎత్తిపోతల పథకంపై చర్చ జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలపైనా చర్చ జరగనుందని సమాచారం.

**జీఎస్**

-------------------------

**రేవంత్ మేడారం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు మేడారంలో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన వివరాలు మా కరస్పాండెంట్ ప్రతాప్ అందిస్తారు.

**వాయిస్ కాస్ట్**

**పీటీసీ - ములుగు**

---------------------------

**రేవంత్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు ఖమ్మం జిల్లాలో 362 కోట్ల రూపాయల విలువచేసే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలోని మద్దులపల్లి వద్ద పలు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అక్కడి నుంచి

నడకమార్గం ద్వారా వెళ్లి JNTU కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అక్కడే నర్సింగ్ కళాశాల భవనాన్ని, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు, కూసుమంచిలో 100 పడకల ఆసుపత్రి, మున్నేరు నుంచి పాలేరు రిజర్వాయర్ కు నీరందించే పథకానికి శంకుస్థాపన చేస్తారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఖమ్మంలో జరగనున్న బహిరంగసభలో ప్రసంగిస్తారు.

**పీటీసీ - ఖమ్మం**

---------------------------

**జీవో**

వికలాంగుల జీవన భద్రత, సామాజిక గౌరవం, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వికలాంగుల మధ్య జరిగే వివాహాలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న వివాహ ప్రోత్సాహక నగదును 1 లక్ష రూపాయల నుంచి 2 లక్షల రూపాయలకు పెంచింది. ఈ మేరకు మహిళలు, పిల్లలు, వికలాంగులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమ శాఖ నిన్న ఉత్తర్వులు జారీ చేసింది.

**డెస్క్**

-------------------------

**జింఖానా గ్రౌండ్స్**

ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చి క్రీడలకు ప్రాధాన్యత ఇస్తోందని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్ లో నిన్న జరిగిన కాకా వెంకటస్వామి మెమోరియల్ టి-20 క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రదానోత్సవంలో మంత్రి మాట్లాడుతూ.. ఈ టోర్నమెంట్ లో ప్రతిభ చూపిన వారిని దేశానికి ప్రాతినిధ్యం వహించేలా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ శిక్షణ ఇప్పించాలని సూచించారు.

**డెస్క్**

--------------------------------

**చౌమహల్లా**

తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో నిన్న సాయంత్రం హైదరాబాద్‌లోని చౌమహల్లా ప్యాలెస్‌లో గజల్, సూఫీ సంగీత కార్యక్రమం ఘనంగా జరిగింది. డెక్కన్ ప్రాంతపు సమ్మిళిత సాంస్కృతిక వారసత్వాన్ని, ఘుజల్–సూఫీ సంగీత సంప్రదాయాల శాశ్వత వైభవాన్ని ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం సాగింది. ప్రముఖ గజల్, సూఫీ గాయని అనితా సింగ్వి భావగర్భితమైన గానంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖు ుల పాల్గొన్నారు.

**డెస్క్**

--------------------------------

**కోమటిరెడ్డి**

అభివృద్ధిలో నల్లగొండను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా, దాదాపు 2వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని రోడ్లు, భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నల్గొండలో 18 కోట్ల రూపాయల పైచిలుకు నిధులతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు నిన్న సాయంత్రం మంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

**పీటీసీ - నల్గొండ**

--------------------------------

**సీపీఐ శతాబ్ది ఉత్సవాలు**

భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) ఏడాది నుంచి నిర్వహిస్తున్న శతాబ్ది ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి. వందేళ్ల చరిత్ర, పార్టీ చేపట్టిన పోరాటాలు, సాధించిన విజయాలను నేటితరానికి వివరించాలనే లక్ష్యంతో జరుపుతున్న ముగింపు వేడుకల్లో భాగంగా ఈ రోజు మధ్యాహ్నం ఖమ్మంలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిథులుగా

సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు. సభలో జాతీయ కార్యవర్గంతో పాటు ఎనిమిది దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారు.

**పీటీసీ - ఖమ్మం**

-------------------------------

**వివరణ**

తెలంగాణ అంతర్జాతీయ హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్‌లో భాగంగా బెలూన్ ల్యాండింగ్‌పై మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నిర్వాహకులు ఖండించారు. నిన్న ఉదయం మొత్తం 18 హాట్ ఎయిర్ బెలూన్‌లు డీజీసీఏ నిబంధనలకు అనుగుణంగా గాలిలోకి ఎగిరాయని, అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారమే ఇవన్నీ సురక్షితంగా ప్రయాణించి నిర్ణీత ప్రాంతాల్లో ల్యాండ్ అయ్యాయని ఒక ప్రకటనలో తెలియజేశారు.

**జీఎస్**

-------------------------

**మంచు దినోత్సవం**

ఈరోజు ప్రపంచ మంచు దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. మంచు క్రీడలు, మంచుతో ఆడే ఆటల ప్రాముఖ్యతను పెంచడం, కుటుంబాలను మంచులో సరదాగా గడపడానికి ప్రోత్సహించడం, మంచు వాతావరణంపై అవగాహన కల్పించడం లక్ష్యంగా దీనిని జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జనవరి మూడవ ఆదివారం అంతర్జాతీయ స్కీ సమాఖ్య (FIS) దీనిని నిర్వహిస్తుంది.

**జీఎస్**

------------------------

**ఉత్సవాలు**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన, కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి మాఘ అమావాస్య జాతర సందర్భంగా,

ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.  అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ...

**బైట్ - ఆది శ్రీనివాస్**

**పీటీసీ - సిరిసిల్ల**

---------------------------

**సీఎం కప్ క్రీడలు...**

సీఎం కప్ క్రీడా పోటీలు విజయవంతం చేసేందుకు  అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని నల్లగొండ జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాసరావు అన్నారు. ఎంపీడీవోలు, ఎంఈఓలు, ఫిజికల్ డైరెక్టర్ లతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను గుర్తించి వారి ప్రతిభను  రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే విధంగా తయారు చేసుకోవాలని కోరారు.

**పీటీసీ – నల్గొండ**

-------------------------

**ప్రమాదం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీతానగరం కాలనీ సమీపంలో నిన్న రాత్రి ట్రాలీ ఆటో బోల్తా పడిన ఘటనలో 20 మంది భక్తులు గాయపడ్డారు. వారిలో ఏడుగురికి తీవ్ర గాయాలు కాగా కొత్తగూడెం ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.  25 మంది అయ్యప్ప భక్తులు మాల విరమణ కోసం కుటుంబ సభ్యులతో కలిసి భద్రాచలం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

**పీటీసీ - భద్రాద్రి**

----------------------------------